JAYABHERIDAILY.COM

తెలుగు దినపత్రిక

# ప్రభాత జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

మేడ్చల్ - మల్కాజ్‌గిరి | గురువారం 09-10-2025

Medchal - Malkajgiri | Thuesday 09-10-2025

jayabherinews

సంపుటి : 02 | సంచిక : 133 | పేజీలు : 8 | వెల : 5

Vol. 02 | Issue 133 | Pages : 8 | ₹: 5

విలేకర్లు కావలెను

మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...

9391 544 889
call me

jayabheripaper@gmail.com





స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం బీసీ రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోను వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో విచారణ గురువారానికి వాయిదా పడింది. గురువారం మధ్యాహ్నం రెండున్నరకు తదుపరి విచారణ చేపడతామని హైకోర్టు తెలిపింది. బుధవారం అటు పిటిషనర్ల తరపు లాయర్లు, ఇటు ప్రభుత్వం తరపు లాయర్లు తమ వాదనలు వినిపించారు. ప్రభుత్వం తరపున అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు.

# బీసీ రిజర్వేషన్ల జీవోపై విచారణ వాయిదా

వాదనలు కొనసాగుతున్న సమయంలో.. గురువారం మరిన్ని వాదనలు వినిపిస్తామని ప్రభుత్వం తరపు న్యాయవాది హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆ సమయంలో పిటిషనర్ల తరపు లాయర్లు.. గురువారమే నోటిఫికేషన్ ఇస్తారని.. హైకోర్టు నిర్ణయం వచ్చే వరకూ నోటిఫికేషన్ జారీ చేయకుండా చూడాలని కోరారు. అయితే హైకోర్టు ఈ అంశాన్ని పట్టించుకోలేదు.

జయభేరి, హైదరాబాద్ :

నోటిఫికేషన్ జారీ చేయకుండా ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేదు. ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకారం.. నేటి ఉదయం నోటిఫికేషన్ రానుంది. అంటే నేటి నుంచే నామినేషన్లు స్వీకరిస్తారు. బీసీ రిజర్వేషన్లపై అన్ని రాజకీయ పార్టీలు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించాయని ప్రభుత్వం తరపు లాయర్ అభిషేక్ మను సింఘ్వీ వాదించారు. జీవోపై స్టే ఇవ్వాలని కోరడం సరైంది కాదని.. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని రిజర్వేషన్లు పెంచుకునే అవకాశం ప్రభుత్వానికి ఉందన్నారు. ఏక సభ్య కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా 42 శాతానికి బీసీ రిజర్వేషన్ల పెంపు జరిగిందని. 97 శాతం ఇంటింటి సర్వే జరిగింది.. బిల్లును గవర్నర్ ఇప్పటివరకు ఆమోదించలేదు.. తిరస్కరించలేదని అభిషేక్ మను సింఘ్వీ తెలిపారు. రిజర్వేషన్లు యాభై శాతం మించకూడదనేది.. సుప్రీంకోర్టు సూచనేనని.. చట్టం కాదన్నారు. ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైనా.. రిజర్వేషన్లు 50 శాతం మించితే.. ఎన్నికలు రద్దవుతాయని సుప్రీంకోర్టు నిబంధన ఉందని పిటిషనర్ తరపు లాయర్ ప్రస్తావించారు. ట్రిపుల్‌టెస్ట్ లేకుండా రిజర్వేషన్లు పెంపు సాధ్యం కాదని 2021లో సుప్రీంకోర్టు కీలక మార్గదర్శకాలను గుర్తు చేశారు. ట్రిపుల్ టెస్టు లేకుండా రిజర్వేషన్లు పెంచొద్దని సుప్రీం ఇచ్చిన మార్గదర్శకాలను కోర్టు దృష్టికి తీసుకు వచ్చారు. బీసీలకు రిజర్వేషన్లు పెంచాలంటే ప్రత్యేకంగా కమిషన్ ఏర్పాటు చేయాలి.. రిజర్వేషన్లు 50 శాతం మించొద్దన్న సుప్రీంకోర్టు తెలిపిందన్నారు. కేవలం షెడ్యూల్ మాత్రమే విడుదల చేశారని వివరణ.. 4 అంశాల ఆధారంగా జీవో 9 ఛాలెంజ్ చేస్తున్నామన్నారు. వన్‌మ్యాన్ కమిషన్ నివేదిక బయటపెట్టలేదు.. ట్రిపుల్ టెస్టు లేకుండానే రిజర్వేషన్లు 50 శాతం మించకూడదన్నారు. అసెంబ్లీలో రిజర్వేషన్ బిల్లు ఎప్పుడు పాసైందని చీఫ్ జస్టిస్ వాదనల సమయంలో అడిగారు. ఆగస్ట్ 31 రెండు సభల్లో పాసైందని గవర్నర్ దగ్గర బిల్లు పెండింగ్‌లో ఉందని తెలిపారు. చట్టంగా ఇంకా మారలేదన్నారు.

# దేశ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయాలి

■ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు



జయభేరి, న్యూ డిల్లీ, అక్టోబర్ 8 :

ప్రజలంతా 'స్వదేశీ'ని స్వీకరించి, దేశ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. బుధవారం నవీ ముంబైలో అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ప్రారంభించిన అనంతరం ఆయన ప్రసంగించారు. స్వదేశీ వస్తువుల వాడకంవల్ల దేశంలో అభివృద్ధి వేగవంతం కావడమే కాకుండా యువతకు మరిన్ని ఉద్యోగావకాశాలు లభిస్తాయని అన్నారు.దేశంలోని ప్రతి ఒక్కరూ గర్వంగా 'స్వదేశీ' అని చెప్పాలని, ఇది ప్రతి పౌరుడికి, మార్కెట్‌కు ఒక మంత్రంలా మారాలని, ప్రజలు దేశీయ వస్తువులను కొనుగోలు చేసి, వాటినే బహుమతులుగా ఇస్తే ఆ డబ్బు తిరిగి మన ఆర్థిక వ్యవస్థకే చేరుతుందని ప్రధాని చెప్పారు. తద్వారా వృద్ధి, ఉపాధి పెరుగుతాయని చెప్పారు. జీఎస్టీ సంస్కరణలవల్ల దేశానికి, ప్రజలకు ఎంతో మేలు జరిగిందని, ఇటీవల ముగిసిన నవరాత్రుల్లో అమ్మకాలు భారీగా జరగడమే ఇందుకు నిదర్శనమని అన్నారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ గత యూపీఏ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 2008 ముంబై ఉగ్రదాడుల తర్వాత పాకిస్థాన్‌పై ఎందుకు దాడి చేయలేదని, ఎవరి ఒత్తిడితో ఆనాటి ప్రభుత్వం ఆ నిర్ణయం తీసుకుందో దేశం తెలుసుకోవాలనుకుంటోందని అన్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వ బలహీన విధానాల వల్లే ఉగ్రవాదులు రెచ్చిపోయారని, దేశ భద్రత బలహీనపడిందని ఆరోపించారు. తమ ప్రభుత్వానికి మాత్రం దేశభద్రతే అత్యంత ప్రధానమని, ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్థాన్‌కు గట్టి సమాధానం ఇచ్చామని గుర్తుచేశారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీకి టీడీపీ దూరం

■ చంద్రబాబు



జయభేరి, అమరావతి అక్టోబర్ 8:

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని టీడీపీ నిర్ణయం తీసుకుంది. అమరావతిలో టీటీడీపీ నేతలతో ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు దాదాపు రెండు గంటల పాటు సమావేశం నిర్వహించారు. పోటీకి పార్టీ శ్రేణులు సమాయత్తంగా లేకపోవడంతో జూబ్లీహిల్స్‌లో పోటీ చేయవద్దని నిర్ణయించారు. అలాగే ఏ పార్టీకి మద్దతు ఇవ్వకూడదని కూడా నిర్ణయం తీసుకున్నారు.ఎన్డీయేలో భాగస్వామిగా ఉండి పోటీ చేస్తే తప్పుడు సంకేతాలు వెళ్తాయని.. అందుకే పోటీకి దూరంగా ఉండాలని చంద్రబాబు భావించినట్లు సమాచారం. ఒకవేళ మద్దతివ్వాలని బీజేపీ సంప్రదిస్తే మాత్రం మద్దతివ్వాలని తెలంగాణ టీడీపీ నేతలకు చంద్రబాబు సూచించారు. ఇక టీడీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడి ఎంపికతో పాటు పార్టీ సంస్థాగత నిర్మాణంపై కూడా సమావేశంలో చర్చించారు. అధ్యక్షుడిని నియమించేలోపు రాష్ట్ర కమిటీలు ఏర్పాటు చేయాలని కోరారు. సమర్థవంతంగా బాధ్యతలు నెరవేర్చేవారికి రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తామని స్పష్టం చేశారు.



# జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్

■ ఆమోదం తెలుపుతూ ఏఐసీసీ ప్రకటన

■ విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో నవీన్

■ 2014 ఎన్నికల్లో ఎంఐఎం అభ్యర్థిగా పోటీ

జయభేరి, హైదరాబాద్, అక్టోబరు 8:

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో తమ అభ్యర్థిగా వల్లాల నవీన్ యాదవ్‌ను కాంగ్రెస్ పార్టీ ఖరారు చేసింది. ఈ మేరకు అఖిల భారత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ బుధవారం ప్రకటన విడుదల చేశారు. సామాజిక కార్యకర్త చిన్న శ్రీశైలం యాదవ్ కుమారుడైన నవీన్ యాదవ్ విద్యార్థి దశ నుంచే చురుకుగా రాజకీయాల్లో పాల్గొన్నారు. ఆర్కిటెక్చర్ పట్టభద్రుడైన ఆయన.. నవ యువ నిర్మాణ్ పేరుతో స్వచ్ఛంద సంస్థ ప్రారంభించి యువతకు ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 2014లో ఆయన జూబ్లీహిల్స్ నుంచి ఎంఐఎం అభ్యర్థిగా పోటీ చేశారు. 2018లో ఎంఐఎం టికెట్ ఇవ్వకపోవడంతో

...మిగతాది 2 లో

# సంక్షేమ గురుకులాలకు తాళాలు



## రేవంత్ సర్కార్‌కు కేటీఆర్ వార్నింగ్

జయభేరి, హైదరాబాద్ అక్టోబర్ 8:

యావత్ దేశానికే తలమానికంగా నిలిచిన తెలంగాణ సంక్షేమ గురుకులాలకు అద్దెలు పేరుకుపోయి చివరికి తాళాలు వేసే దుస్థితి రావడం అత్యంత దుర్మార్గమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. విద్యాశాఖను తన వద్దే పెట్టుకున్న ముఖ్యమంత్రి, గురుకుల భవనాలకు ఏకంగా ఏడాది కాలం నుంచి అద్దెబకాయిలు చెల్లించకపోవడం రేవంత్ రెడ్డి అసమర్థతకు, చేతకానితనానికి నిదర్శనమని విమర్శించారు.పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన ఈ అత్యుత్తమ వ్యవస్థను కుప్పకూల్చి కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయాలన్న కుట్రలో భాగంగానే సీఎం రేవంత్ ఇదంతా చేస్తున్నట్టు అనుమానం కలుగుతోందని కేటీఆర్ అన్నారు. ఓవైపు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల భవితవ్యాన్ని అంధకారంలోకి నెడుతున్న ముఖ్యమంత్రి సంక్షేమ గురుకులాలను కూడా సమాధి చేసే పన్నాగాలు చేస్తే సహించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలతోపాటు అగ్రవర్ణ పేదలకు కార్పొరేట్ స్థాయి

...మిగతాది 2 లో

2 మోత మ్రోగిస్తున్న దీవాళి, వెండి

2 గంజాయి స్వాధీనం

▶▶ మొదటిపేజీ తరువాయి

## సంక్షేమ గురుకులాలకు తాళాలు

విద్యనందించిన రెసిడెన్షియల్ వ్యవస్థను బలిపెడితే బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని రేవంత్ రెడ్డి గుర్తుపెట్టుకుంటే మంచిదని కేటీఆర్ హెచ్చరించారు. రెండేళ్లు నిండకుండానే రెండున్నర లక్షల కోట్ల అప్పులు తెచ్చిన రేవంత్ రెడ్డి, కనీసం గురుకులాల కిరాయి కూడా కట్టకుండా ఆ సొమ్ముతో ఎవరి జేబులు నింపుతున్నాడో లెక్కలు చెప్పాలని డిమాండ్ చేశారు. వెంటనే కాంగ్రెస్ సర్కారు రాష్ట్రంలోని అన్ని గురుకుల భవనాల అద్దె బకాయిలను విడుదలచేసి విద్యార్థులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ఒకవేళ గురుకులాలకు తాళాలు వేసే దుస్థితే వస్తే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి తెలంగాణ వ్యాప్తంగా ఈ నిరంకుశ కాంగ్రెస్ సర్కారుపై సమరశంఖం పూరిస్తామని కేటీఆర్ అన్నారు. చిన్నారుల భవితవ్యంతో చెలగాటమాడుతున్న రేవంత్ రెడ్డికి ప్రజాక్షేత్రంలోనే గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్

పార్టీని వీడి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగారు. 2023 అసెంబ్లీఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయాలని భావించినా అప్పటీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆయన్ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. ప్రస్తుతం జూబ్లీహిల్స్ శాసనసభ నియోజకవర్గానికి ఎన్నికల ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. యాదవ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా, తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తెరమీదకు వచ్చినప్పటి నుంచి అభ్యర్థిగా ఆయన పేరే ప్రముఖంగా వినిపించింది. అయితే ఈ సీటు తమకే కేటాయించాలంటూ మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్, కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, కంజర్ల విజయలక్ష్మి, మురళీగౌడ్ తదితరులు అధిష్ఠానానికి విజ్ఞప్తి చేశారు. ఇన్‌చార్జ్ మంత్రులు, పీసీసీ నాయకులు చర్చలు జరిపి నవీన్‌యాదవ్, అంజన్‌కుమార్ యాదవ్, సీఎన్‌రెడ్డి పేర్లను ఏఐసీసీకి పంపించారు. చివరి వరకూ టికెట్ కేటాయింపుపై ఉత్కంఠ సాగినప్పటికీ అధిష్ఠానం నవీన్ యాదవ్ వైపే మొగ్గుచూపింది. నవీన్ యాదవ్‌కు పార్టీ టికెట్ కేటాయించడంతో ఆయన ఇంటి వద్ద బుధవారం రాత్రి అభిమానులు, కార్యకర్తలు బాణసంచా కాల్చుతూ సంబురాలు చేసుకున్నారు. కాగా.. తనను అభ్యర్థిగా ప్రకటించిన సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డికి నవీన్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ ఉప ఎన్నికలో భారీ మెజారిటీతో కాంగ్రెస్ విజయం తథ్యమన్నారు.

### ఆధ్యాత్మిక శీర్షిక
## మనసులో మాట

## ఏది నీది..!?

**నీవు జీవించినంత కాలం ప్రతి క్షణం నీదే...**

**ఒక మనిషి చనిపోయాడు. దేహంలోంచి ఆత్మ బయటకు వచ్చింది. చుట్టూ చూశాడు. చేతిలో పెట్టెతో దేవుడు తన దగ్గరకు వచ్చాడు. చనిపోయిన మనిషికీ భగవంతుడుకి మధ్య సంభాషణ ఇలా సాగింది.**

దేవుడు: మానవా..నీ శరీరం పడిపోయింది. ఇక ఈ జన్మ ముగిసింది. నాతో పద.

మనిషి: అయ్యో ఇంత త్వరగానా? నేను భవిష్యత్తు గురించి ఎన్నో కలలు కన్నాను స్వామీ!

దేవుడు: తప్పదు నాయనా! నీవు నాతో రావాల్సిన సమయం వచ్చింది. నడు.

మనిషి: నాకోసం తెచ్చిన ఆ పెట్టె ఇటివ్వండి. ఏం తెచ్చారో చూస్తాను

దేవుడు: నీకు చెందినవి ఉన్నాయి.

మనిషి: నావా? అంటే నా బట్టలు, డబ్బులు, భూమి పత్రాలు అవా?

దేవుడు: అవెప్పటికీ నీవి కావు. అవన్నీ భూమివే. అక్కడే ఉంటాయి

మనిషి: పోనీ నా జ్ఞాపకాలున్నాయా దాన్లో?

దేవుడు: కాదు. జ్ఞాపకాలనేవి కాలానికి చెందినవి. కాలగర్భంలోకి వెళ్లిపోతాయి

మనిషి: అయితే నా ప్రతిభ, ప్రజ్ఞ ఉండి ఉంటాయి!

దేవుడు: అవి పరిస్థితులవి నీవి కావు

మనిషి: నా స్నేహితులున్నారా అందులో?

దేవుడు: వారు కేవలం నీతో కొద్ది దూరం కలిసి వచ్చే తోటి ప్రయాణికులు మాత్రమే

మనిషి: హూం..నా భార్య, బిడ్డలునా?

దేవుడు: వారు నీతో కలిసి ఒక నాటకంలో పాల్గొన్న పాత్రధారులు

మనిషి: అయితే నీవద్ద ఉన్న పెట్టెలో నా శరీరం ఉండుండాలి!

దేవుడు: తప్పు. నీ శరీరం ధూళికి చెందినది. మట్టిలో పడుతుంది.

మనిషి: స్వామీ అయితే నా ఆత్మా?

దేవుడు: ఆత్మ నీదెలా అవుతుంది. అది నాది.

మనిషి: ఆ పెట్టె ఇటివ్వు స్వామి అని తీసుకుని తెరిచి చూశాడు. కళ్లలో నీళ్లు సుడులు తిరిగాయి. ఆపెట్టె ఖాళీగా ఉంది.

మనిషి కాలం చెస్తే తనతో తీసుకువచ్చేది ఏదీ ఉండదు అని చెప్పేందుకే దేవుడు ఈ ఖాళీ పెట్టె తెచ్చాడని అర్థం అయింది. బతికున్నంత కాలం నా వాళ్లు, అవన్నీ నావే, ఇవన్నీ నాకే అని ఆశతో, ఆరాటంతో పరుగుతు పెడుతూ పరమాత్మ స్మరణ మరిచాను అని దుఖిఃతుడయ్యాడు.

మనిషి: స్వామీ చివరగా అడుగుతున్నాను. నాది అనేది ఏమైనా ఉందా అసలు?

దేవుడు: ఉంది. నీవు జీవించినంతకాలం ప్రతి క్షణం నీదే.

ఆ క్షణాల్లో నీవు ఆర్జించే మంచి, చెడు యొక్క పర్యవసానాలు నీకే చెందుతాయి. అందుకే ప్రతిక్షణం మంచిని పంచాలి, పెంచాలి, భగవన్నామం స్మరించాలి. పశ్చాతాపులను క్షమించాలి. తోటివారి నుంచి మనకి సంక్రమించే చెడును విసర్జించాలి, మానవసేవమాధవసేవలను గుర్తించి జీవించాలి. ఎప్పుడు ఎవరినో ఒకరిని బ్లాక్ చేయడం వాడి మెసెజ్ లకి రిప్లై ఇవ్వకపోవడం కాకుండ అందరిని కలుసుకునిపోండి కాస్తో కూస్తో బాగుపడతారు

ఎక్కువ రోజులు ఎవరు బ్రతకరు. ఉన్న రొజులు అయిన పక్కన వాడికి మీ జ్ఞాపకాలని ఇవ్వండి...

నీతోటి వారిని నీ సహోదరులుగా భావించి సహాయ సహకారాలను అందించండి. భగవంతుడు ఎక్కడో ఉండడు ప్రతి నరుని ఆత్మలో సజీవుడై నిత్యం సంచరిస్తూ ఉంటాడు. నీవు చేసే పనుల్లో మంచి చెడు రెండింటిని చూస్తూ నీ జీవితానికి అర్థం పరమార్థాన్ని అందిస్తాడు భగవంతుడు. అంతేకానీ భగవంతునిపై నిందని వేయటం మాని నువ్వు నీ పనిని సక్రమంగా చేస్తే మానవ జీవితానికి అర్థం పరమార్థం దక్కుతుంది...



✍ Dr. హరి హర నాద రాజు
శంబాలా 360 సోలుషన్స్

# భారత్ వైపు చూస్తున్న ప్రొఫెషనల్స్

**హెచ్1బీ వీసా దరఖాస్తు ఫీజును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ డోనల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయం అక్కడ ఉంటున్న నిపుణులైన భారతీయుల్ని వెనక్కి తీసుకురావచ్చన్న ఆలోచనను ఇక్కడి పాలకుల్లో కల్పించింది.విదేశాల్లో ఉంటున్న భారతీయులు స్వదేశానికి వచ్చి దేశ నిర్మాణంలో భాగస్వాములు అయ్యేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి సన్నిహితంగా ఉండే అధికారి ఒకరు చెప్పారు.**



హెచ్1బీ వీసాలు అమెరికాకు ఉపయోగపడతాయని, వాటి దరఖాస్తు ఫీజు పెంచడం వల్ల అంతర్జాతీయ ప్రతిభను భారతదేశంవైపు ఆకర్షించే అవకాశం ఏర్పడుతుందని ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలిలో సభ్యుడొకరు చెప్పారు.30 ఏళ్లుగా టెక్నాలజీ, మెడికల్, ఇతర ఇన్నోవేటివ్ రంగాలలో భారత్ నుంచి వలస వెళ్లిన అత్యంత ప్రతిభావంతులైన నిపుణులను రివర్స్ బ్రెయిన్ డ్రెయిన్ ద్వారా తిరిగి రప్పించాల్సిన సమయం ఆసన్నమైంది.అమెరికాతో పాటు ఆస్ట్రేలియా, యూరప్ దేశాల్లో వలసదారులు, ముఖ్యంగా భారతీయులకు వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళనలు ప్రవాసులను ఈ దిశగా ఆలోచించేలా చేస్తోందని చెప్పడానికి కొన్ని సంఘటనలు ఉన్నాయి. అయితే లక్షల మందిని బెల్లేవ్ నుంచి బెంగళూరు తీసుకురావడం చెప్పినంత తేలిక్కాదని కొంతమంది నిపుణులు అన్నారు.అమెరికా తర్వాత.. యూరప్, ఆస్ట్రేలియాలోనూ భారతీయులకు నిరసనలు ఎందుకు ఎదురవుతున్నాయి?20 ఏళ్ల కిందట అమెరికాలో స్థిరపడిన కొంతమంది భారతీయుల్లో నితిన్ హాసన్ ఒకరు. గతేడాది ఆయన బెంగళూరు రావాలని హఠాత్తుగా నిర్ణయం తీసుకున్నారు.అయితే అదంత తేలికైన నిర్ణయం కాదు. ఎందుకంటే, మెటాలో లక్షల రూపాయల జీతాన్ని వదులుకుని భారత్‌లో అనిశ్చితిలో ఉన్న స్టార్టప్‌ల రంగంలోకి వెళ్లాలని తీసుకున్న నిర్ణయమది.సొంతంగా ఏదో ఒకటి చేయాలని అనుకునేవాడిని. అయితే వలసదారుడిగా అమెరికాలో అందుకు నాకున్న స్వేచ్ఛ చాలా తక్కువ" అని ఆయన చెప్పారు.ఆయన భారత్ తిరిగొచ్చిన తర్వాత రెండు స్టార్టప్‌లు ప్రారంభించారు.

ఇందులో అమెరికాలో స్థిరపడిన భారతీయులు ‘‘స్వదేశానికి తిరిగి రావడం వల్ల కలిగే భావోద్వేగ, ఆర్థిక, వృత్తిపరమైన సవాళ్లను అధిగమించడంలో సాయపడే బీ2ఐ (బ్యాక్2 ఇండియా) అనే ప్లాట్‌ఫామ్ కూడా ఉంది.ట్రంప్ రెండోసారి అధ్యక్షుడయ్యాక వలసదారులతో వ్యవహరిస్తున్న తీరు చూసి, అమెరికా వెళ్లాలని భావిస్తున్న అనేకమంది తమకు ఫోన్ చేస్తున్నారని, హెచ్1బీ గొడవల వల్ల ఇది ఇంకా పెరగవచ్చని ఆయన బీబీసీతో చెప్పారు.తమకు ఇకపై గ్రీన్ కార్డు రాకపోవచ్చని అనేకమంది నిపుణులు భావిస్తున్నారు. బ్యాక్2 ఇండియాను సంప్రదిస్తున్న వారి సంఖ్య పెరిగింది. ట్రంప్ రెండోసారి అధ్యక్షుడైన తర్వాత మాకు వచ్చే కాల్స్ మూడురెట్లు పెరిగాయి. గత 6నెలల్లో 200 మందికి పైగా ఎన్ఆర్ఐలు, తిరిగి రావడానికి ఉన్న అవకాశాల గురించి అడిగారు" అని హసన్ చెప్పారు.అమెరికా యూనివర్సిటీల్లో భారతీయ ప్రతిభావంతుల కోసం వెదుకుతున్న వాళ్లు ఈ మార్పు నిజమేనంటున్నారు."ఐవీ లీగ్ యూనివర్సిటీల్లో చదువుతూ, చదువు పూర్తైన తర్వాత ఇండియా వెళ్లిపోవాలని భావిస్తున్న విద్యార్థుల సంఖ్య ఈ సీజన్‌లో 30శాతం పెరిగింది" అని బీడీఓ ఎగ్జిక్యూటివ్ సెర్చ్ సీఈఓ శివానీ దేశాయ్ చెప్పారు.ఈ అనిశ్చితి భారత సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లను అమెరికాలో తమ కెరీర్ గురించి తీవ్రంగా ఆలోచించేలా చేస్తోందని ఆమె అన్నారు."అనేకమంది ఇప్పటికే ఇక్కడ స్థిరపడినప్పటికీ, సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు, ఇతర సీనియర్ మేనేజర్లు భారత్‌కు వెళ్లిపోవడాన్ని సీరియస్‌గా ఆప్షన్‌గా భావిస్తున్నట్లు నా దృష్టికి వచ్చింది’’ అని దేశాయ్ చెప్పారు. భారత్‌లోని బహుళజాతి కంపెనీల రిమోట్ కార్యాలయాలు లేదా గ్లోబల్ కేపబలిటీ సెంటర్లు (జీసీసీ) పెరిగాయి. ఈ సంస్థల్లో ఉద్యోగావకాశాలు ఉండటం కూడా సొంత దేశానికి వెళ్లాలనుకునే భారతీయుల ఆలోచనకు బలం చేకూరుస్తోంది.టెక్ నిపుణులకు అమెరికా ద్వారాలు మూస్తే, ఈ కార్యాలయాలు అలాంటి నిపుణులకు కేంద్రంగా మారవచ్చు. దీని వల్ల జీసీసీలు ప్రతిభావంతులకు మరింత ఆకర్షణీయంగా మారతాయని అస్సెట్ మేనేజ్‌మెంట్ సంస్థ ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ తెలిపింది.అమెరికాకు వలస వెళ్లిన మేథో సంపత్తిని తిరిగి తీసుకు రావడానికి ప్రభుత్వం వైపు నుంచి సీరియస్‌గా ప్రయత్నం జరగాలని, అయితే ప్రస్తుతం అది కనిపించడం లేదని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు మీడియా సలహదారుగా పని చేసిన సంజయ్ బారు చెప్పారు.

"తాను వెనక్కి రప్పించాలని భావిస్తున్న అగ్రశ్రేణి శాస్త్రవేత్తలు, నిపుణులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను విదేశాలకు వెళ్లి గుర్తించాలి. ఈ ప్రయత్నం ప్రభుత్వంలో ఉన్నత స్థాయి నుంచి జరగాలి" అన్నారు. అంతరిక్షం, అణు సాంకేతికతవంటి రంగాలలోని ప్రతిభావంతుల్ని స్వదేశానికి తీసుకురావడానికీ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ వంటి సంస్థలను ఏర్పాటు చేయడానికీ భారత తొలి ప్రధాని నెహ్రూ ఆ రోజుల్లో ఇలాగే చేశారని సంజయ్ బారు గుర్తు చేశారు.ఇక్కడి ప్రతికూలతలు అంటే చట్టపరమైన నిబంధనలు, అధికార యంత్రాంగపు నిర్లక్ష్య వైఖరి, వ్యాపారానికి అనుకూలమైన పరిస్థితులు కల్పించకపోవడం వంటివి దశాబ్దాలుగా సంపన్నులు, అధిక సంపాదన కలిగిన భారతీయులు వలస వెళ్లి పోవడానికి ప్రధానమైన కారణాలు.2020 నుంచి దాదాపు 5 లక్షల మంది భారతీయులు తమ పౌరసత్వాన్ని వదులుకున్నారని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. మరోవైపు పౌరసత్వం వదులుకోవడం, ఇతర దేశాలలో స్థిరపడుతున్న మిలియనీర్లు అధికంగా ఉన్న టాప్ 5 దేశాలలో భారత్ కూడా ఒకటి.విదేశాల్లో ఉన్న భారతీయులను తిరిగి తీసుకు వచ్చే విషయంలో ప్రభుత్వం నిజంగా సీరియస్‌గా ఉంటే, అనేక అడ్డంకులను తొలగించాలని హాసన్ అన్నారు.ఇందులో సరళమైన పన్నుల విధానం, స్పెషల్ స్టార్టప్ వీసాలవంటి ప్రోత్సాహకాలతోపాటు, మౌలిక సదుపాయాలు, పెరిగిపోతున్న పట్టణ రద్దీ వంటి సమస్యలను కూడా పరిష్కరించాల్సి ఉంటుంది.అంటే దీని అర్థం, మేధావులు, విద్యావంతులు ఎదగడానికి అవసరమైన వాతావరణాన్ని సృష్టించాలని.‘‘వారి సొంత దేశంలో పరిశోధన, అభివృద్ధిని మెరుగుపరచడం, విద్యలో స్థాయిని పెంచడం కూడా ఇందులో భాగంగా ఉండాలి’’ అని సంజయ్ బారు అన్నారు.ఎందుకంటే, గత 50 ఏళ్లలో భారతీయ ప్రతిభను అమెరికాకు ఇంతగా ఆకర్షించిన అంశాలు ఇవే...


## ఒరిస్సా నుంచి బస్సులో వస్తున్న 20 కేజీల గంజాయి స్వాధీనం

- ఒడిస్సా కు చెందిన నిందితుడి అరెస్ట్..
- పట్టుకున్న గంజాయి విలువ రూ.11 లక్షలు గా ఉంటుందని అంచనా.



✍ **జయభేరి, హైదరాబాద్ :**

నాలుగు బ్యాగుల్లో గంజాయిని నింపుకొని, ఒరిస్సా నుంచి హైదరాబాద్ కు వచ్చే వోల్వో బస్సులో లోని లగేజ్ బాక్స్ లోను పెట్టి దర్జాగా లోపల ఏసి బస్సులో కూర్చొని హైదరాబాద్ కు వస్తున్న ఒడిస్సా కు చెందిన నాభి నాయక్ అలియాస్ హరి కి సంబంధించిన 20.600 కేజీల గంజాయిని రంగారెడ్డి ఎన్ఫోర్స్మెంట్ టీం పట్టుకున్నారు. గతంలో భారీగా గంజాయి స్మగ్లింగ్ చేస్తూ హైదరాబాద్ రాయదుర్గం ప్రాంతంలో ఎస్ఓటి పోలీసులకు పట్టుబడిన నాభిన్ నాయక్ అలియాస్ హరి ఒరిస్సా నుంచి నాలుగు బస్తాల్లో 20 కేజీలకు పైగా గంజాయిని తీసుకువస్తూ ఉన్నాడనే సమాచారం అందుకున్న ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ రంగారెడ్డి జిల్లాకు చెందిన ఏఈఎస్ జీవన్ కిరణ్ సిఐలు సుభాష్ చందర్ ఇతర సిబ్బందిని కలిసి రామోజీ ఫిలిం సిటీ వద్ద బస్సును నిలిపి తనిఖీలు నిర్వహించి అందులో ఉన్నటువంటి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని తూకం వేయగా 20.600 కేజీలుగా ఉన్నట్లు గుర్తించారు. పట్టుకున్న గంజాయి విలువ రూ.11 laksమేర ఉంటుందని అంచనా వేశారు. గంజాయిని పట్టుకున్న టీంలో ఏఈ ఎస్ జీవన్ కిరణ్ సిఐలు సుభాష్ చందర్ బాలరాజు ఎస్ఐలు వెంకట్ రవి అఖిల్ తో పాటు సిబ్బంది ఉన్నారు. పట్టుకున్న గంజాయిని నిందితుడిని హయత్ నగర్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించారు. గంజాయిని పట్టుకున్నటువంటి ఎన్ఫోర్స్మెంట్ టీంను ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షానవ్వాస్ ఖాసీం, డిప్యూటీ కమిషనర్ పి దశరథ్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్ కిషన్లు అభినందించారు.



## మోత మ్రోగిస్తున్న దీవాళి, వెండి

✍ **జయభేరి, ముంబై, అక్టోబరు 8:**

ఖరీదైన లోహాల గురించి ప్రస్తావన వస్తే ముందు వరుసలో ఉంటుంది బంగారం. పైగా ఇటీవల కాలంలో బంగారం ధర అంతకుమించి అనే స్థాయిలో పెరిగిపోతుంది. ఇది ఎక్కడదాకా వెళ్తుందో తెలియడం లేదు కానీ.. ప్రస్తుతానికి అయితే ధర తారాజువ్వలాగా ఆకాశంలో ప్రయాణం చేస్తోంది. ఒకప్పుడు తులం బంగారం ధర 50 నుంచి 60 వేల మధ్యలో ఉండేది. కానీ ఈ ఏడాది మాత్రం ఏకంగా 1,20,000 మార్కును దాటిపోయింది. లక్ష రూపాయలకు తులం అంటేనే చాలామంది నోర్లు వెళ్లబెట్టారు. కానీ ఇప్పుడు లక్ష 50 వేల వరకు వెళ్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. మరికొందరేమో ధర తగ్గుతుందని పేర్కొంటున్నారు. ఈ ఊగిసలాట మధ్య మరో చర్చ కూడా మొదలైంది. బంగారమే అత్యంత ఖరీదైన లోహం అనుకుంటే.. ఇప్పుడు దానిని మించిపోయేలా ఉంది వెండి. ఒకప్పుడు వెండికి అంతగా డిమాండ్ గా ఉండేది కాదు. కిలో ధర మహా అయితే 20 నుంచి 40 వేల మధ్యలో ఉండేది. కానీ ఇప్పుడు రెండు కిలో ధర లక్ష రూపాయలను మించిపోయింది. అంతేకాదు ధరలో బంగారంతో పోటీపడుతోంది. గడిచిన ఏడాదిలోనే వెండి ధర ఏకంగా 54 శాతం పెరిగింది. పారిశ్రామిక రంగంలో వెండిని విపరీతంగా వినియోగిస్తున్నారు. సోలార్ ప్యానల్స్, ఎలక్ట్రానిక్స్ రంగాలలో వెండికి విపరీతమైన డిమాండ్ ఉంది. ఇది ఇలాగే ఉంటే వెండి కిలో ధర 2 లక్షలకు చేరుకుంటుందని, వచ్చే ఐదేళ్లలో మూడు లక్షల బాగా వెళుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇన్వెస్టర్లు కూడా బంగారం పై కంటే వెండి మీద ఎక్కువ పెట్టుబడి పెడుతున్నట్టు తెలుస్తోంది.ఇటీవల కాలంలో ప్రపంచ వ్యాప్తంగా సౌర విద్యుత్ వినియోగం పెరిగిపోయింది. సౌర విద్యుత్ తయారీలో వెండి కి విపరీతమైన ప్రాధాన్యం ఉంటుంది. అందువల్లే వెండిని ఎక్కువగా వినియోగిస్తున్నారు. ప్యానెల్స్ నిర్మాణంలో వెండికి ప్రాధాన్యం ఇస్తున్నారు. అందువల్లే వెండి ధర విపరీతంగా పెరుగుతుంది. వచ్చే మూడు సంవత్సరాలలో బంగారానికి డిమాండ్ తగ్గిపోతుందని.. ఇదే సమయంలో వెండికి గిరాకీ పెరుగుతుందని నిపుణులు పేర్కొంటున్నారు.. “ఒకప్పుడు వెండికి అంతగా గిరాకీ ఉండేది కాదు. పారిశ్రామిక అవసరాలు పెరిగిపోయాయి. సౌర విద్యుత్ ఫలకాల తయారీలో వెండి వినియోగం ఎక్కువైంది. అందువల్లే ఈ లోహానికి డిమాండ్ పెరిగింది. భవిష్యత్తు కాలంలో ధర మరింత ఎక్కువయ్యే అవకాశం ఉందని” నిపుణులు పేర్కొంటున్నారు.

# రేవంత్ సర్కార్ ను బొందపెట్టడం ఖాయం

■ గొంగిడి మహేందర్ రెడ్డి

జయభేరి, యాదగిరిగుట్ట, అక్టోబర్ 08 :



రెండున్నరేళ్ల రేవంత్ రెడ్డి సర్కార్ పాలనపై విసుగుచెందిన ప్రజానీకం కేసీఆర్ వెంటే ఉంటామని బీఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నట్లు మాజీ డిసిసిబీ చైర్మన్,బీఆర్ఎస్ పార్టీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, జూబ్లీహిల్స్ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బొందపెట్టేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. తుర్కపల్లి మండలం దయ్యంబండ తండా గ్రామ పరిధిలోని మంచిరోని మామిళ్లకు చెందిన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు,గౌడ్ సంఘం అధ్యక్షుడు తాటికొండ రాజుగౌడ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వకుడోత్ రవినాయక్, కాంగ్రెస్ నాయకులు తుమ్మల యాదిరెడ్డి, బాసిరెడ్డి తిరుపతిరెడ్డి,ఆదర్శ రెడ్డి, సతీష్ రెడ్డి,అంజిరెడ్డి,అజిత్ గౌడ్, నర్సయ్య గౌడ్, చంద్రయ్య గౌడ్, భాస్కర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, మహిపాల్ రెడ్డి,రాంరెడ్డి,సందీప్, సాయివర్ధన్ రెడ్డి, బాల్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,బానుగౌడ్, దేవేందర్ గౌడ్, బబ్లూ నాయక్ తండాకు చెందిన బీజేపీ మాజీ సర్పంచ్ మాడొత్ రమేశ్ నాయక్ తో పాటు సుమారు 200 మంది కాంగ్రెస్,బీజేపీకి రాజీనామా చేసి బుధవారం యాదగిరిగుట్టలో గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల్లో ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి పాలన రైతుల పాలిట శాపంగామారిందన్నారు. రైతు భరోసా లేదు,రైతు బీమా లేదు,నాణ్యమైన విద్యుత్ సరఫరా కావడం లేదని మండిపడ్డారు. 22 నెలల పాలనలో ఆయన చేసింది శూన్యమన్నారు. సకాలంలో యూరియా అందక ఎంతో మంది రైతులు నరకం అనుభవిస్తున్నారన్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చినట్టే ఇచ్చి వారికి బిల్లులు రాక ఇళ్లు కట్టలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నట్లు తెలిపారు. గ్రామాలలో అభివృద్ధి నిలిచిపోయిందన్నారు. రైతుల పక్షపాతిగా పదేళ్ల కేసీఆర్ పాలన సాగిందని ప్రజలు పొగడ్తల వర్షం కురిపిస్తున్నారని అన్నారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా కారు గుర్తుకు ఓటేసేందుకు ప్రజలు సిద్ధమయ్యారని తెలిపారు. అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కర్రుకాల్చి వాత పెట్టాలని పిలుపునిచ్చారు. ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి నిధులు సమకూర్చడంలో ఇక్కడి ఎమ్మెల్యే ఘోరంగా విఫలమయ్యారని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డును ఇంటింటికీ పంపిణీ చేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ సునామీ రాబోతుందని, ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టబోతున్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్,బీఆర్ఎస్ తుర్కపల్లి మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, బీఆర్ఎస్వీ నియోజకవర్గ కన్వీనర్ ర్యాకల రమేశ్ యాదవ్ పాల్గొన్నారు.



## ఈదమ్మా ఆలయ నిర్మాణానికి భూమి పూజా

జయభేరి, డిండి :

డిండి మండలంలోని వావిలికోల్ గ్రామ పంచాయతీ పరిధిలోని వడ్డెర గూడెం గ్రామంలో ఈదమ్మ తల్లి (మాంధాత)దేవాలయ పునర్నిర్మాణ భూమి పూజ బుధవారం వడ్డెర గూడెం గ్రామ పెద్దలు ,ప్రజలు,భక్తులు అందరూ కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఓర్సు ముత్యాలు,మాజీ ఎంపీటీసీ ఓర్సు అంజయ్య,బత్తుల శీను, వెంకటయ్య, వెంకటేష్, లక్ష్మీనారాయణ,సత్తయ్య, ఈద్దయ్య తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు బాధితుల న్యాయ సాధనకు ఎమ్మెల్యే ఇల్లు ముట్టడిస్తాం

■ పాతగుట్ట రోడ్డు బాధితుల కోసం ఉద్యమించిన బీజేపీ.. బాధితులను పరామర్శించిన రచ్చ శ్రీనివాస్, కర్రె ప్రవీణ్

జయభేరి, యాదగిరిగుట్ట, అక్టోబర్ 8 :



ప్రముఖ పుణ్యక్షేత్ర పట్టణమైన యాదగిరిగుట్ట నుండి పాత శ్రీ లక్ష్మీనరసింహస్వామి కొలువైన పాత గుట్ట వరకు చేపట్టిన రోడ్డు విస్తరణలో ఇల్లు,స్థలాలు కోల్పోయే బాధితులకు సంపూర్ణ న్యాయం జరగాలని, బాధితులకు తాజా బహిరంగ మార్కెట్ ప్రకారం నష్టపరిహారంతో పాటు సహాయ పునరావాసం కల్పించాలని,లేనిపక్షంలో ఎమ్మెల్యే నివాసాన్ని ముట్టడిస్తామని బిజెపి హెచ్చరించింది. బుధవారం పట్టణ బిజెపి శాఖ అధ్వర్యంలో పట్టణం నుండి పాతగుట్ట వరకు నూతనంగా రోడ్డు విస్తరణ లో భాగంగా ఇల్లు కోల్పోతున్న బాధితులను బిజెపి నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ బిజెపి అభివృద్ధికి ఎప్పుడూ వ్యతిరేకం కాదు అని స్పష్టం చేశారు. అయితే ముందస్తు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా... భయభ్రాంతులను గురి చేస్తూ రోడ్డు మార్కింగ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. గతంలో కూడా యాదగిరిగుట్ట పట్టణంలో రోడ్డు విస్తరణ జరిగింది. అప్పుడు బాధితుల వివరాలు ముందుగా నమోదు చేసుకొని,వారికి నష్టపరిహారం ప్రజలను చెల్లించడం జరిగింది.. అప్పుడు ఏ విధంగా అయితే నష్టపరిహారం చెల్లించారో అదేవిధంగా వీరికి కూడా నష్టపరిహారం చెల్లించాలని వారు కోరారు. చాలామంది ఇండ్లు సగానికి పైగా కోల్పోతున్నారు. వారికి నష్టపరిహారం చెల్లించి, సహాయ పునరావాసం కల్పించి రోడ్డు విస్తరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బాధితులతో భారీ నిరసన కార్యక్రమం చేసి, ఎమ్మెల్యే ఇల్లు ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ నెంబర్ ఆకుల చంద్రమౌళి,పట్టణ మాజీ అధ్యక్షులు బోనగిరి శ్యాంసుందర్, పట్టణ కార్యదర్శిలు ఆలేటి కర్ణ, పాలుగుల సురేష్, సీనియర్ నాయకులు లెంకలపల్లి శ్రీను, రంగ సత్యం ,బొమ్మగాని రాజమణి,తాళ్ల భాస్కర్ రెడ్డి, సుడుగు రాజిరెడ్డి,అశోక్, బంధారపు మల్లేష్ గౌడ్, రంగా రేఖ, నల్ల వాసుదేవ రెడ్డి, బోడ సురేష్,వాల్మీకి అజయ్, బుచ్చిబాబు,ఆకుల దేవేందర్, నాగేందర్,శివరాత్రి అనిల్, రాపోలు నవీన్, సంద ప్రవీణ్, వంశి, భోగా అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కొత్తూరు సుబ్బరాయునికి 42 గ్రాములు బంగారు గొలుసు విరాళం..!

■ ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.

జయభేరి, నంద్యాల:

ప్రముఖ శైవక్షేత్రం లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవమైన పాణ్యం మండలం, ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి 42 గ్రాములు బంగారు తాళిబొట్టు గొలుసు బుధవారం విరాళంగా వితరణ చేసినట్లు ఆలయ ఈవో యం.రామక్రిష్ణ తెలిపారు. తిరుపతి పట్టణమునకు చెందిన కర్నాటి సుబ్బ ప్రశాంత్, ధర్మపత్ని కర్నాటి స్వాతి వారి కుటుంబ సభ్యులకు శ్రీ స్వామి వారు ఇంటి ఇలవేల్పు కావడంతో మొక్కుబడిగా 42 గ్రాములు (4 తులముల,200 మిల్లీ గ్రాములు) బంగారు తాళిబొట్టు గొలుసును ఆలయ అధికార సిబ్బందికి అందజేశారు. వారికి ఆలయ మర్యాదలతో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, శాలువాలతో సత్కరించి ప్రసాదము, స్వామి వారి కంకణం, స్వామి వారి ప్రతిమ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు సురేష్ శర్మ సిబ్బంది, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, దాత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో ఎన్నికల హెల్ప్ డెస్క్

జయభేరి, కొత్తగూడెం:

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, ప్రాదేశిక, పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు కలెక్టరేట్లో 24 గంటలూ పనిచేసే హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ జీతిష్ వి పాటల్ ప్రకటించారు. ఈ ఎన్నికల ప్రక్రియకు సంబంధించి అదనపు డీఆర్డీఓ రవికుమార్ (ఫోన్ నంబర్ 85018 50264), స్కూల్ అసిస్టెంట్ సాయికృష్ణ (ఫోన్ నంబర్ 93966 54181) లను జిల్లా లైజనింగ్ అధికారులుగా కలెక్టర్ నియమించారు.

## 2625 కేజీల నల్ల బెల్లం 200 కేజీల పట్టిక స్వాధీనం

జయభేరి, డిండి :



ఉదయం 3 గంటల సమయంలో చెరుకుపల్లి గ్రామ సమీపంలో డిండి పోలీస్ వారు పెట్రోలింగ్ డ్యూటీ చేయుచుండగా అదే సమయంలో ఒక మహేంద్ర బొలెరో వెహికల్ TG07U6853 దాని డ్రైవర్ అనుమాదాస్పదంగా నడపటంతో అటి వాహనాన్ని పోలీసు వారు ఆపి తనిఖీ చేయగా అందులో సుమారుగా 75 బస్తాలులో ఒక్కొక్క బస్తాల 35 కేజీల చొప్పున మొత్తం 2625 కేజీల నల్ల బెల్లం అలాగే ఐదు బస్తాల పట్టిక ఒక్కొక్కటి 40 కేజీలు గలవి మొత్తం 200 కేజీల పట్టిక ను పోలీసు వారు గుర్తించి అట్టి వారిని అదుపులకు తీసుకుని విచారించగా వారు గవర్నమెంట్ నిషేధించినటువంటి సారా తయారు చేయడం కోసం ఇట్టి బెల్లంను అక్రమ రవాణా చేస్తున్నట్లు తెలపడం జరిగింది. వారి వివరములు కేతావత్ రవి, వయసు 27 సంవత్సరాలు కులం లంబాడా,వృత్తి వ్యవసాయం కొత్త తండా విలేజ్ రమావత్ రమేష్ గద్దె వెంకటేష్ అనువారు ఇటి అక్రమ రవాణాను చేయడం జరిగింది . ఇట్టి వారి పైన డిండి ఎస్ఐ బాలకృష్ణ కేసు నమోదు చేయడం అయినది, ఇట్టి అక్రమ రవాణాలు జరిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డిండి ఎస్ఐ హెచ్చరించడం జరిగినది.

## స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడం ఖాయం

జయభేరి, వనపర్తి:

ఎన్నికల నగారా మోగించిన నిరంజనుడు.బాకీ కార్డుల పంపిణీకి ప్రజల అనూహ్య స్పందన.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ బొందపెట్టడం ఖాయం. వెల్లువలా తరలివచ్చిన బి.ఆర్.ఎస్ శ్రేణులు. మాజీ మంత్రి సింగిరెడ్డి. నిరంజన్ రెడ్డి ఎన్నికల నగారా మోగించి పాటగడ్డ(20వ వార్డ్)నందు అలవికాని, ఆచరణ సాధ్యం కాని,అమలు కానీ హామీలు ఇచ్చి బకాయిపడ్డ రూపాయలు ఎన్నో బాకీ కార్డు ద్వారా ఇంటింటికి పంపిణీ చేశారు. బాకీ కార్డులు అందుకున్న మహిళలు, నిరుద్యోగులు,వృద్ధులు అనూహ్యంగా స్పందిస్తూ స్వయంగా కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలు వివరిస్తూ వారికి బుద్ధి చెబుతామని కె.సి.ఆర్ కి అండగా నిలుస్తామని అన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ,మహాలక్ష్మి ద్వారా మహిళకు 50000, రైతు భరోసా ద్వారా 76000, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు, విద్యార్థులకు విద్యా బరోసా, విద్యార్థినులకు స్కూటీలు, వృద్ధుల ఫించన్ల ద్వారా 44000, వికలాంగుల ఫించన్ల ద్వారా 44000, కళ్యాణ లక్ష్మీ ద్వారా తులం బంగారం, రైతు కూలీలకు రైతు భరోసా వంటి పథకాలకు కాంగ్రెస్ పార్టీ బకాయి పడ్డదని ప్రజలకు వివరిస్తూ ఎన్నికల్లో వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు.



## జాతీయ బాలికా దినోత్సవంలో భాగంగా కిశోర బాలికలకు అవగాహన

జయభేరి, పరవాడ:

జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఈ నెల 11న పరవాడలో ఘనంగా నిర్వహించుటకు సంబందిత అధికారులు నిశ్చయించడంతో కేడిఎస్ సూపర్వైజర్ హెచ్.వి రమణి ఆధ్వర్యంలో బుధవారం అనకాపల్లి జిల్లా పరవాడ మండలం నాయుడుపాలెం పంచాయతీలో గల మొట్టపాలెం హైస్కూల్ విద్యార్థినీలకు (బాలికలు) అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్.వి రమణి మాట్లాడుతూ సైబర్ నేరాల నిరోధకత, బాలికలు రుతుక్రమంలో తీసుకోవల్సిన జాగ్రత్తలు, శుభ్రత గురించి క్లుప్తంగా వివరించారు. తదనంతరం కిషోర బాలికలకు మ్యూజికల్ చైర్స్ ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కూండ్రపు వరలక్ష్మి సీతారామయ్య, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు,సిబ్బంది, నాయుడుపాలెం పంచాయతీ పరిధి అంగన్వాడీ టీచర్లు సిహెచ్. కృష్ణవేణి, కె. కుమారి, బి.వరహాలమ్మ, జి.పార్వతి, కె.కమల, ఎమ్.గోవిందమ్మ, కిశోర బాలికలు, పాల్గొన్నారు.

## అంగనవాడి కేంద్రాన్ని సందర్శించిన ఐసీడీఎస్ పీడీ సూర్యలక్ష్మి



జయభేరి, పరవాడ:

మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో పోషకాహార మహోత్సవం కార్యక్రమం సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 16వ తేదీ వరకు నిర్వహించబడుతుందని ఐసిడిఎస్ అధికారులు పేర్కొన్నారు.దీంట్లో భాగంగా బుధవారం పరవాడ,వెన్నలపాలెం అంగన్వాడి కేంద్రంలోనిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా అభివృద్ధి సంక్షేమ శాఖ సాధికారిక అధికారిణి సూర్య లక్ష్మి పాల్గొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో తల్లులు, గర్భిణులు,బాలింతలు, చిన్న పిల్లల తల్లులు పురుషులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళ అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అధికారిణి సూర్యలక్ష్మి మాట్లాడుతూ పోస్క విలువలు కలిగినటువంటి ఆహార పదార్థాలు తినడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ అంగనవాడి కేంద్రాల్లో ఎగ్జిబిషన్ చేయబడిన ఫుడ్ స్టాలను సందర్శించి వాటి ప్రాముఖ్యత గురించి లబ్ధిదారులకు వివరించారు. పోషక మహోత్సవాలు సందర్భంగా ఊబకాయ మరియు చిన్న తనంలో తల్లిపాలు ప్రాముఖ్యత గురించి అలాగే ఇంటి పరిసరాల్లో మొక్కలు నాటే కార్యక్రమం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో అర్హులైన ప్రతి లబ్ధిదారులు గర్భిణీలు, బాలింతలు చిన్న పిల్లలు గాని అంగన్వాడి కేంద్రం ద్వారా డిబేట్ పద్ధతిలో నమోదు చేసుకోవాలని కోరారు.ఈనెల 12వ తేదీన అంతర్జాతీయ కిషోర్ బాలికల దినోత్సవం సందర్భంగా బాలికల హైస్కూల్లో పిడి ఆధ్వర్యంలో గేమ్స్ నిర్వహించబడ్డాయి.దీంట్లో గెల్పొందిన విజేతలకు 12వ తేదీన బహుమతి ప్రధానము నిర్మించబడుతుందని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జీఎస్టి 2.0 పై అవగహన కార్యక్రమం




జయభేరి, పరవాడ:

సూపర్ జీఎస్టీ 2.0 కార్యక్రమంలో భాగంగా ఇంటర్మీడియట్ జూనియర్ కాలేజ్ అయినటువంటి పరవాడ గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో వక్తృత్వ పోటీలు ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు అందరితో ఈ అంశంపై సెమినార్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ మరియు అనకాపల్లి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మద్దిలి వినోద్ బాబు పాల్గొని విద్యార్థులకు సూపర్ జిఎస్టి ఏ విధంగా ఉంటుంది దాని వల్ల ప్రయోజనాలు ఏమిటి అని వివరించారు.ఈ విషయాన్ని విద్యార్థులు అందరూ ప్రజలందరికీ తెలిసే విధంగా విషయాన్ని చెప్పాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు లక్ష్మీ కుమారి,కళ్యాణి, సత్యనారాయణ, లక్ష్మి, ఉషాకుమారి లక్ష్మీకాంతం, శేఖర్ బాబు, సత్యనారాయణ, పద్మ ,దివ్య ,ఈశ్వరరావు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ముక్కంటి సేవ లో అషు రెడ్డి



జయభేరి, శ్రీకాళహస్తి అక్టోబర్ 8:

శివయ్య దర్శనం మనస్సు కు ఎంతో ప్రశాంతతను ఇస్తుందని సినీ నటి అషు రెడ్డి తెలిపారు. ఆమె బుధవారం రాహు కాల సమయం లో శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకుని గురుదక్షిణామూర్తి వద్ద వేద పండితులచే ఆశీర్వచనం తీసుకున్నారు. అషు రెడ్డి కు వేద పండితులు స్వామి అమ్మవార్ల చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం అషు రెడ్డి మీడియాతో మాట్లాడుతూ శివయ్య ఆశీస్సులతోనే పలు సినిమాల్లో నటించే అవకాశాలు వస్తున్నాయన్నారు.ప్రస్తుతం హిందీ సినిమాలో నటిస్తున్నాని తెలిపారు. శివపార్వతుల దీవెనల కోసం శ్రీకాళహస్తీశ్వరాలయం కు వచ్చినట్లు వివరించారు.

# మాజీ ఎమ్మెల్యే సమక్షంలో చేరికలు

✍ జయభేరి, పీ ఏ పల్లి :

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయింది అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం గుడిపల్లి మండలం గణపురం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు,కార్యకర్తలు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు. బీఆర్ఎస్ లో చేరిన నాయకులకు గులాబీ కండువాలను కప్పి మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ తమ పార్టీలోకి ఆహ్వానించారు.



అనంతరం ఆయన మాట్లాడుతూ.....స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి అని ఆయన పిలుపు ఇచ్చారు. మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి అని ఆయన కోరారు.అసమర్థ కాంగ్రెస్ పాలనలో సబ్బండ వర్గాలకు అన్యాయం జరిగింది అని ఆయన అన్నారు.కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు విసుగు చెందారు అని ఆయన తెలిపారు. ఆరు గ్యారంటీల మోసాన్ని, 420హామీలను ప్రజలకు వివరించాలి అని ఆయన కోరారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ హయాంలో ప్రవేశపెట్టిన అనేక ప్రజా సంక్షేమ పథకాలు యావత్ దేశానికి దిక్సూచిగా మారాయని అన్నారు.

కేసీఆర్ తోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని పునరుద్ఘాటించారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 ఏండ్లు అయిందన్నారు.బీఆర్ఎస్ లో చేరిన ప్రతీ కార్యకర్త కుటుంబానికి గులాబీ పార్టీ అండగా నిలుస్తున్నదని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక సభ్యత్వం పొంది మృతిచెందిన కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షలు అందజేస్తున్నామని అన్నారు. సభ్యత్వాల నమోదులో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో బీఆర్ఎస్ పార్టీ ఉన్నదని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారిపోయాయని అన్నారు. ప్రతీ గ్రామంలో పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామం,డంపింగ్ యార్డు, రైతు వేదికలను కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిందని అన్నారు.

గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేసిందని అన్నారు. కేసీఆర్ దూరదృష్టి ఫలితంగా గ్రామాల్లో అడుగంటిన చెరువులన్నీ ప్రస్తుతం జలకళతో దర్శనమిస్తున్నాయని అన్నారు. అనేక మారుమూల గ్రామాల్లోనూ ఇంటింటికీ మిషన్ భగీరథ పథకం ద్వారా స్వచ్ఛమైన తాగు నీరు అందుతున్నదని అన్నారు. రైతులకు పంట పెట్టుబడిసాయం చేయాలనే ధృఢ సంకల్పంతో రైతు బంధు, రైతు బీమా వంటి చారిత్రాత్మక పథకాలను కేసీఆర్ రూపకల్పన చేశారని అన్నారు. ఈ రెండు పథకాలు దేశానికే దిక్సూచిగా మారాయని అన్నారు. పేదింటి ఆడపిల్లల పెండ్లి కోసం కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా రూ.1,00,116 మేనమామ కట్నంగా కేసీఆర్ సర్కార్ అందజేసిందని చెప్పారు.

వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యంగులు, వృద్ధులకు, బీడీ కార్మికులకు ప్రభుత్వం పెన్షన్ అందజేసిందని అన్నారు. దశాబ్దాల భూవివాదాలను తెరదించి భూయజమానులకు హక్కులు కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ధరణీ పోర్టల్ ను రూపొందించిందని అన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పించిందని అన్నారు. దేవరకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషిచేశామని అన్నారు. ప్రజలు కెసిఆర్ పాలనను కోరుకుంటున్నారని రాభోయే రోజుల్లో కెసిఆర్ పాలన రావాలంటే స్థానిక ఎన్నికలే అందుకు పునాదులు వేయాలని, కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారని ఎన్నికలు ఏవైనా బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.రానున్న రోజుల్లో ఇతర పార్టీల నుంచి కూడా బీఆర్ఎస్ లోకి భారీగా వలసలు ఉంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెల్లుగూరి వల్లపు రెడ్డి, మునగాల అంజి రెడ్డి, అర్వపల్లి నర్సింహ,ఎర్ర యాదగిరి,మద సుధాకర్ గౌడ్, రైనబోయిన శ్రీను, BC విభాగం మండల అధ్యక్షులు బొడ్డుపల్లి మహేందర్, శ్రీను,అశోక్, తదితరులు పాల్గొన్నారు.



## మహాలక్ష్మి మహిళావృద్ధుల ఆశ్రమములో భోజనాలు ఏర్పాటు

✍ జయభేరి, దేవరకొండ :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సభ్యులు అల్లె పాండు రిటైర్డ్ ఉప కోశాధికారి వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఈ రోజు మహాలక్ష్మి మహిళా వృద్ధుల ఆశ్రమములో మాతలకు బిస్కెట్స్, పండ్లు పంపిణి చేసి మధ్యాహ్నం భోజనాలు అందజేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధమాతలకు భోజనాలు ఏర్పాటుచేయడంలో నాకు అవకాశం కల్పించిన మా కార్యదర్శి అంకం చంద్రమౌళికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. అంకం చంద్రమౌళి కార్యదర్శి మాట్లాడుతూ మా పెన్షనర్స్ సంఘం సభ్యులు తమ మనుమల పుట్టినరోజు సందర్భంగా, తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వృద్ధమాతలకు ఆహారం అందజేయడం, ఆశ్రమమునకు అవసరాలు తీర్చడం సంతోషాన్ని కలిగిస్తుంది అన్నారు. ఆశ్రమం కార్యదర్శి చెరిపల్లి జయలక్ష్మి, సహాయ కార్యదర్శి జాగ్రతి మాట్లాడుతూ పెన్షనర్స్ సంఘం వారు మా ఆశ్రమం నకు ఎన్నో విధాల సహాయ, సహకారాలు అందజేస్తున్నారు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లె పద్మ,ఆశ్రమం కేర్ టేకర్ పగిడిమర్రి జానకి, పెన్షనర్స్ మిత్రులు అప్పం వీరయ్య, అలంపల్లి శ్రీనివాస్, మౌలానా, బొల్లెద్దు లక్ష్మయ్య తదితరులు పాలుగోన్నారు.

## శివరత్నమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన ప్రముఖులు



✍ జయభేరి, తుర్కపల్లి, అక్టోబర్ 08:

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య తల్లి అంబటి శివరత్నమ్మ మరణించడంతో బుధవారం ఆమె దశదిన కర్మ సందర్భంగా పలువురు ప్రముఖులు ఆమె చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి,పీఎంపీ,ఆర్ఎంపీ రాష్ట్ర అధ్యక్షుడు నేతి రాజేశ్వర్ రావ్.,గౌరవ అధ్యక్షుడు పునుగొంటి హనుమంతరావు, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు రాజు,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఫిషికే నర్సింగ రావు,మండల అధ్యక్షుడు పెండెం రవి,మాజీ ఎంపిపి బొరెడ్డి రాంరెడ్డి, మాజీ సర్పంచ్ పడాల చంద్రం,చాడ భాస్కర్ రెడ్డి, అడ్వకేట్ పడాల శ్రీనివాస్, పడాల శ్రీకాంత్, కుటుంబ సభ్యులు అంబటి వినోద్ కుమార్,డాక్టర్ శ్వేత, విద్యాసాగర్, డాక్టర్ కరుణాసాగర్, గ్రామీణ వైద్యులు దుగ్యాల రవికుమార్, బొడ్డు కృష్ణ, కసిర బోయిన బాలయ్య, కళ్యాణి కృష్ణ , చిలివేరు రవి ,జర్నలిస్టులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ ని ఆదరించండి

■ బి.విజయ సారధి, సిపిఐ జిల్లా కార్యదర్శి




✍ జయభేరి, గార్ల, అక్టోబర్8:

ప్రజా సమస్యల పరిష్కారం కోసం, నిత్యం పోరాటాలు చేస్తున్న సిపిఐ పార్టీని స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఆదరించాలని సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక గిరి ప్రసాద్ భవనంలో సోమనబోయిన కృష్ణమూర్తి అధ్యక్షతన సిపిఐ మండల సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టిఆర్ఎస్, బిజెపిలకు వ్యతిరేకంగా కలిసి వచ్చే శక్తులతో కలిసి స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంకై ప్రధాన ఎజెండాగానే సిపిఐ ముందుకు వెళుతుందన్నారు. గార్ల మండల ప్రధాన సమస్య అయిన పాకాల ఏటిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పాలకులకు ఎన్నికల హామీగానే మిగిలిపోతుందని అన్నారు. సకల సౌకర్యాలు కలిగిన బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేసి ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. గార్ల మండలంలో నాలుగు ఎంపీటీసీ స్థానాలు, ఒక జడ్పిటిసి స్థానంలో సిపిఐ పార్టీ పోటీ చేస్తుందని తెలిపారు. సిపిఐ పార్టీని బలపరిచి, సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్,మండల కార్యదర్శి జంపాల వెంకన్న, పోతుల నరసింహారావు, ధూపాటి జనార్ధన్, కట్టేబోయిన బిక్షమయ్య, మాగం లోకేష్, ధరావత్ వీరన్న, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి వారికి ఆర్థిక సహాయం

■ కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



✍ జయభేరి, మల్లాపూర్ :

మల్లాపూర్ VNR గార్డెన్ లో ఉప్పల్ మండలానికి చెందిన 224 కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ ద్వారా పేదింటి వారికి ఆర్థిక సహాయంగా దోహదపడుతుంది, ప్రతి ఒక్క లబ్ధిదారులు తీసుకున్న చెక్కులను వెంటనే అకౌంట్లో డిపాజిట్ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో MRO వాణి రెడ్డి కార్పొరేటర్లు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, శాంతి సాయి జెన్ శేఖర్ BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బాకీ కార్డును వివరిస్తున్న మాజీ శాసనసభ్యులు

✍ జయభేరి, పి ఏ పల్లి :

పీ ఏ పల్లిమండల కేంద్రంలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ బాకీ కార్డులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....22 నెలల కాంగ్రెస్ పాలనలో గ్యారంటీల జాడే లేదు అని ఆయన అన్నారు. అందుకే ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డులు పంచుతున్నాం అని ఆయన తెలిపారు.రైతు రుణమాఫీ డిసెంబర్ 9 లోపే చేస్తామని చెప్పిండ్రు అని ఆయన అన్నారు .హామీలే కాదు ఇంటింటికి గ్యారెంటీ కార్డు కూడా స్వయంగా వాళ్లే పంచిండ్రు అని తెలిపారు.గ్యారెంటీ కార్డులను దగ్గర పెట్టుకొని రాకుంటే మాకు గుర్తు చేయమని ఆనాడే చెప్పిండ్రు ఆయన అన్నారు. గ్యారెంటీ కార్డులు ఇచ్చి 22 నెలలు పూర్తయిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు అని ఆయన గుర్తు చేశారు.వాళ్ళు ఇచ్చిన గ్యారెంటీ కార్డుల ప్రకారమే ఎవరెవరికి ఎంత బాకీ ఉన్నారో తెలిసేలా కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డు రూపంలో అందిస్తున్నాం అని ఆయన తెలిపారు.రూ. 50వేల కోట్లు రుణమాఫీ చేస్తామని 20 వేల కోట్లు చేశామని చెప్పారు అని,అందులో కూడా రూ. 17000 కోట్లు మాత్రమే రుణమాఫీ చేసిండ్రు అని ఆయన తెలిపారు.రైతుబంధు కాదు రైతు భరోసా అని చెప్పిన ప్రకారం ఒక్కో ఎకరానికి రూ. 19 వేల బాకీ ఉంది అని అన్నారు.మహిళలకు 2500 రూపాయలు మొదటి నెల నుంచే ప్రారంభిస్తామని చెప్పి.. ఒక్కో మహిళకు 55 వేల రూపాయలు బాకీ ఉంది అని తెలిపారు.మొత్తం ఆసరా పెన్షన్లు ప్రతి ఒక్కరికి 44 వేల రూపాయలు బాకీ ఉంది అని ఆయన తెలిపారు.ఒక ఇంట్లో ఇద్దరికి ఇస్తామని చెప్పిన వాళ్లకు కలిపితే రూ. 88 వేలు బాకీ ఉన్నట్టే అని ఆయన అన్నారు. వికలాంగులకు కూడా ఒక్కొక్కరికి 44 వేల రూపాయలు బాకీ ఉంది అని ఆయన అన్నారు.ఆటో కార్మికులకు ఏడాదికి 12 వేలు అని చెప్పిన ప్రకారం 22,000 బాకీ ఉంది అని ఆయన తెలిపారు.2,00,000 ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇప్పటికి 5000 ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు అని ఆయన ఆరోపించారు. గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు కూడా ఏడాదికి 12,000 అని చెప్పారు వాళ్లకు కూడా 24000 బాకీ ఉంది అని ఆయన అన్నారు.ఇచ్చిన ఒక్క గ్రూప్1 లో కూడా మొత్తం పైరవీలు చేసి కోట్ల రూపాయలు తీసుకొని ఉద్యోగాలను ఆంద్రోళ్లకు కట్టబెట్టిండ్రు అని ఆయన తెలిపారు.ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామని చెప్పి వాళ్ళను కూడా మోసం చేసిండ్రు అని ఆయన తెలిపారు.విద్యార్థులకు 5 లక్షల భద్రత కార్డులు ఇస్తామని చెప్పి వాళ్ళను మోసం చేసిండ్రు అని ఆయన తెలిపారు.ఈ హామీలన్నీ కూడా రేవంత్ మాత్రమే కాదు.. సోనియమ్మ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కార్గే లు చెప్పినవే,ప్రభుత్వ ఉద్యోగులనే కాదు ఔట్సోర్సింగ్ ఉద్యోగలను కూడా దారుణంగా మోసం చేసిందు అని ఆయన అన్నారు.ఎవరైనా ప్రభుత్వాన్ని నిలదీస్తే అరెస్టులు చేసి అక్రమ కేసులు బనాయిస్తున్నారు అని ఆయన తెలిపారు. యూరియాలో ఉన్న నిలబడి మహిళా రైతు చనిపోతే పరామర్శించిన పాపాన పోలేదు అని ఆయన తెలిపారు.రైతుల ప్రాణాలంటే ఈ ప్రభుత్వానికి ఇంత నిర్లక్ష్యమా అని డిమాండ్ చేశారు.ఇన్ని ఇబ్బందులకు గురి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఏ ముఖం పెట్టుకొని ప్రజల్లోకి వస్తారో చూద్దాం..ఎన్నికలని ఇండ్ల ముందుకు వస్తే ఈ కార్డులు చూపించి నిలదీయండి అని ఆయన కోరారు.కాంగ్రెస్ పార్టీ నాయకులకు తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెల్లుగూరి వల్లపు రెడ్డి, మునగాల అంజి రెడ్డి, అర్వపల్లి నర్సింహ,మద సుధాకర్ గౌడ్, రైనబోయిన శ్రీను, BC విభాగం మండల అధ్యక్షులు బొడ్డుపల్లి మహేందర్, ఎర్ర యాదగిరి, కురకుల శేఖర్,ధర్మపురి కొట్టి,నారాయణదాసు వెంకటేష్,నరేష్, సైదులు, బిక్షం,తదితరులు పాల్గొన్నారు.





## బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు తక్షణమే విడుదల చేయాలి

■ బొచ్చు కళ్యాణ్ ఎసఎఫఐ జిల్లా ఉపాధ్యక్షులు

✍ జయభేరి, పరకాల, అక్టోబర్ 08:

బుధవారం ఎస్ఎఫ్ఐ పరకాల మండల కమిటీ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి మడికొండ ప్రశాంత్ మండల అధ్యక్షుడు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బెస్ట్ అవైలబుల్ పాఠశాలకు మూడేళ్లగా బకాయిలు చెల్లించకపోవడం వల్ల విద్యార్థి తల్లిదండ్రులకు పాఠశాలల యాజమాన్యం లేఖలు రాశారు దీనివల్ల పాఠశాలలో చదువుతున్న 23 వేల మంది దళిత విద్యార్థులు 7వేల మంది గిరిజన విద్యార్థులు చదువుకు దూరమయ్యే పరిస్థితి ఉందన్నారు. ఈ విద్యార్థుల యొక్క ఫీజు 154 కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలన్నారు. గత ఆరు నెలలుగా విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి వెంటనే బకాయిలు విడుదల చేయాలన్నారు లేదంటే రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తల్లిదండ్రులతో, విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేష్, విజయ్, అన్వేష్,రాకేష్, కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ లో ఇంటింటా తిరిగి బాకీ కార్డ్ పంపిణీ

■ కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ "బాకీ కార్డు" ఉద్యమం
■ ఏ వర్గానికి కాంగ్రెస్ ఎంత బాకీ ఉందో ఇంటింటికి ఈ కార్డుతో ప్రజలకు వివరిద్దాం.
■ రాబోయే స్థానిక సంస్థల, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుదాం.
■ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



✍ జయభేరి, మల్లాపూర్ :

మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు హామీల పేరుతో బాకీ పడ్డ మొత్తాన్ని తక్షణం చెల్లించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు డిమాండ్ చేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ.. ఈ సందర్భంగా వివిధ హామీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన తరువాత హామీలను నెరవేర్చకుండా ప్రజలకు లక్షలాది రూపాయలను బాకీపడ్డారని అవన్నీ చెల్లించాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. రైతు బంధు మొదలుకొని మహిళలకు, యువతులకు, వృద్ధులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు తులం బంగారం ఎప్పుడు ఇస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ క్రోడింగ్ మీద విద్యార్థులకు అవగాహన కల్పించాలి

✍ జయభేరి, తుర్కపల్లి, అక్టోబర్ 08:

కంప్యూటర్ కోడింగ్ మీద విద్యార్థుల్లో అవగాహన పెంపొందించాలని డీఈవో కందుల సత్యనారాయణ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలోని మోడల్ స్కూల్లో ఏక్ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్ అంశంపై గణిత ఉపాధ్యాయులకు జిల్లాస్థాయిలో శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి కంప్యూటర్ కోడింగ్ పై అవగాహన పెంపొందించేందుకుగాను ప్రభుత్వ పాఠశాలలో 6 నుండి 9 తరగతుల వరకు చదువుకుంటున్న విద్యార్థుల కోసం ఉద్దేశించిన శిక్షణ కార్యక్రమము అని తెలిపారు. కంప్యూటర్ కోడింగ్ విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడానికి వారి నిత్యజీవితంలో ఎదురయ్యే సమస్యలను ఉదాహరణగా చూపుతూ క్రమ పద్ధతిలో ఆ సమస్యలను సాధించుటకు ఉద్దేశించిన పుస్తకాల్లో విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేట్లుగా ఉపాధ్యాయులు బోధించాలని అన్నారు. విద్యార్థి దశ నుండి కోడింగ్ పట్ల పిల్లలకు ఆసక్తి కనపరిచేలా చేస్తే భవిష్యత్తులో ఆజ్ఞానంతో వారు ఉన్నత స్థితికి చేరుకోవడానికి దోహదపడతాయని అన్నారు. అనంతరం మధ్యాహ్న భోజన నీ పరిశీలించారు. విద్యార్థులకు సరియైన మోతాదులో భోజనం అందించడం లేదని గుర్తించి వంట వండే వారిని మందలించారు. ఇకమీదట ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని ప్రిన్సిపల్ను ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శోభారాణి, జిల్లాలోని గణిత ఉపాధ్యాయులు, శిక్షకులు పాల్గొన్నారు.






# ఈ సినిమా టీజర్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది

తెలుగు ప్రేక్షకులు అంటే నాకు చాలా ఇష్టం. ఈ సినిమాతో మీ అందరికి ముందుకు రావడం చాలా సంతోషంగా ఉంది. డైరెక్టర్ సుని గారితో వర్క్ చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. ఆయన కన్నడలో చాలా విజయవంతమైన సినిమాలు అందించారు. గత వైభవ అద్భుతమైన స్క్రిప్టు. హిస్టరీ మైథాలజీ సనాతన ధర్మ ఎలిమెంట్స్ అన్నీ అద్భుతంగా కుదిరిన స్క్రిప్ట్ ఇది. తెలుగు కన్నడ రెండిట్లోనూ షూట్ చేసాము. ఆశిక రంగనాథన్ తన కెరీర్ లో బెస్ట్ పెర్ఫార్మన్స్ ఈ సినిమాల్లో చేశారు. ఈ సినిమాల తనతో కలిసి నటించడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమాకి పనిచేసిన ప్రతి టెక్నీషియన్ తమ కెరీర్ బెస్ట్ వర్క్ ఇచ్చారు. శాండీ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. ఆయన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ తో సినిమా నేను నెక్స్ట్ లెవెల్ తీసుకువచ్చారు. అనురాగ్ అద్భుతంగా పాడారు. ఈ సినిమాకి పనిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు. ఇది చాలా పెద్ద ప్రాజెక్టు. మా నిర్మాత ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా గ్రాండ్ స్కేల్ లో తీశారు. రీసెంట్ ఓజి సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయిన తర్వాత పవన్ కళ్యాణ్ గారు ఒక అద్భుతమైన మాట చెప్పారు. ఆర్ట్ మనుషుల్ని ఒక్కటి చేయాలని. ఆయన కన్నడ వెళ్తే కూడా అక్కడ చాలా అద్భుతమైన కన్నడలో మాట్లాడతారు. నేను కూడా హైదరాబాద్ వచ్చినప్పుడు తెలుగులో మాట్లాడడానికి ప్రయత్నించాను. టీజర్ సాంగ్ రిలీజ్ చేసాము. ఇంకా ముమ్ముందు కంటెంట్ రిలీజ్ చేయబోతున్నాము. కంటెంట్ లో మీకు నిజాయితీ కనిపిస్తే తప్పకుండా సపోర్ట్ చేయండి. నవంబర్ 14న కన్నడ తెలుగులో గత వైభవ సినిమా రిలీజ్ అవుతుంది. తెలుగు ప్రేక్షకుల ఆశీర్వాదం ఉండాలని కోరుకుంటున్నాను. ఇప్పటివరకు నేను చేసిన రెండు తెలుగు సినిమాలు రిలీజ్ అయ్యాయి. ఫస్ట్ కన్నడ సినిమా తెలుగులోకి వస్తోంది. అది గత వైభవ సినిమా కావడం చాలా స్పెషల్ ఫీలింగు. ఇప్పటివరకు నేను చేసిన సినిమాల్లో చాలా డిఫరెంట్ సినిమా ఇది. డిఫరెంట్ గా ఉంటుంది. ఈ సినిమాలో నాలుగు డిఫరెంట్ స్టోరీస్ ఉన్నాయి. చాలా ఇష్టంగా చేసిన సినిమా ఇది. డైరెక్టర్ సుని గారు సినిమాని చాలా అద్భుతంగా తీశారు. తెలుగు ప్రేక్షకులకు ఆయన స్టైల్ ఆఫ్ ఫిలిం మేకింగ్ ఇష్టపడతారని నమ్ముతున్నాను.డైరెక్టర్ సునీ మాట్లాడుతూ అందరికీ నమస్కారం.ఇది ఫాంటసీ మైథిలాజికల్ మూవీ. నవంబర్ 14న రిలీజ్ అవుతుంది. మీరందరూ థియేటర్స్ లో చూస్తారని కోరుకుంటున్నాను. ప్రొడ్యూసర్ దీపక్ మాట్లాడుతూ... ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేశాము. కంటెంట్ నచ్చితే తప్పకుండా సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను.

# సూర్య 46 క్రేజీ న్యూస్




కోలీవుడ్ యాక్టర్ సూర్య చివరగా రెట్రో సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాగా.. ప్రస్తుతం వెంకీ అట్లూరితో మూవీ చేస్తున్న విషయం తెలిసిందే. సూర్య 46గా రాబోతున్న ఈ మూవీలో సూర్య సరసన మమితా బైజు హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రానికి జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. చాలా రోజులుగా సినిమా అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్న అభిమానుల కోసం క్రేజీ వార్త బయటకు వచ్చింది. ఈ మూవీకి సంబంధించిన షూటింగ్ అప్‌డేట్ ఒకటి అభిమానుల్లో జోష్ నింపుతోంది. ప్రస్తుతం సూర్య 46 చిత్రీకరణ కొనసాగుతుంది. ఇంతకీ సూర్య టీం ఎక్కడుందో తెలుసా..? యూరోపియన్ కంట్రీ బెలారస్‌లో ఉంది. ఈ షెడ్యూల్‌లో సూర్య అండ్ టీంపై వచ్చే యాక్షన్ సీక్వెన్స్‌తోపాటు ఓ పాటను చిత్రీకరించనున్నారట. సూర్య 46లో బాలీవుడ్ భామ రవీణా టాండన్. సీనియర్ నటి రాధికాశరత్ కుమార్, తమిళ నటి భవాని స్రే కీలక పాత్రల్లో నటిస్తున్నారు. టాలీవుడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరి ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తున్నాడు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ , ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశి, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ సినిమాతో సూర్య టాలీవుడ్ ఎంట్రీ ఇస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.



# ఆ కోరిక తీరింది..


ఊహలు గుసగుసలాడే సినిమతో తెలుగు తెరకు పరిచయమైన నటి రాశీ ఖన్నా అందం, అభినయంతో టాలీవుడ్ లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. "జై లవ్ కుశ", "వెంకీ మామ", "ప్రతి రోజు పండగే" వంటి సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగుతో పాటు అటు తమిళ్, మలయాళంలోనూ పలు సినిమాలతో అలరించిన రాశీ.. ఇప్పుడు బాలీవుడ్ లోనూ బిజీ అయ్యింది. ఇటీవలే సిద్దార్థ్ మల్హోత్రా సరసన యోధా, ది సబర్మతి రిపోర్ట్ సినిమాలతో బ్యాక్ టూ బ్యాక్ హిట్స్ అందుకుంది. ప్రస్తుతం తెలుగులో సిద్ధూ జొన్నలగడ్డ సరసన తెలుసు కదా, పవన్ కళ్యాన్ ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలు చేస్తోంది. ఉస్తాద్ భగత్ సింగ్ లో శ్రీలీలతో పాటు రాశీ కూడా ప్రధాన పాత్రలో కనిపించనుంది. ఇటీవలే రాశీ పాత్రకు సంబంధించిన చిత్రీకరణ కూడా పూర్తైనట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇదిలా ఉంటే.. ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రాశీ 'ఉస్తాద్ భగత్ సింగ్' లో పవన్ కళ్యాణ్ తో కలిసి నటించడంపై తన అభిప్రాయాన్ని పంచుకుంది. ఎట్టకేలకు పవన్ కళ్యాణ్ తో నటించాలనే తన కోరిక నెరవేరింది అంటూ ఎమోషనల్ కామెంట్స్ చేసింది. రాశీ మాట్లాడుతూ.. ఫస్ట్ ఈ సినిమాను పవన్ కళ్యాణ్ కోసం మాత్రమే చేశాను. డైరెక్టర్ హరీష్ నాకు కాల్ చేసినప్పుడు స్క్రిప్ట్ కూడా చూడలేదు.. కేవలం పవన్ కళ్యాణ్ నటిస్తున్నారని తెలుసుకొని వెంటనే ఒకే చెప్పాను అని తెలిపింది. చాలా మందికి పవన్ కళ్యాణ్ తో నటించాలానే కోరిక ఉంటుంది. నాకు కూడా పవన్ కళ్యాణ్ తో నటించాలనే కోరిక ఈ సినిమా ద్వారా తీరింది అంటూ చెప్పుకొచ్చింది రాశీ.



# అతని వల్ల తొమ్మిదేళ్లు ఆ పని చేయలేదన్న హీరోయిన్

పాయల్ ఘోష్.. ఈ అమ్మడి గురించి చాలా మందికి తెలిసే ఉంటుంది.. తెలుగులో మంచు మనోజ్ హీరోగా నటించిన ప్రయాణం సినిమాలో హీరోయిన్ గా చేసింది. అలాగే యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా నటించిన ఊసరవెల్లి సినిమాలో హీరోయిన్ ఫ్రెండ్ గా నటించింది ఈ అమ్మడు. ఆ తర్వాత హిందీలో పలు సినిమాలు చేసింది. ఈ అమ్మడి అసలు పేరు హారిక. సినిమాల్లోకి వచ్చాకా పాయల్ ఘోష్ గా మార్చుకుంది. తెలుగు, కన్నడ, హిందీ, తమిళ సినిమాలలో నటించి మెప్పించింది ఈ చిన్నది. వివాదాస్పద కామెంట్స్ వార్తల్లో మాత్రం నిలుస్తుంది. ఇప్పటికే ఆమె పేరు చాలా కాంట్రవర్సీలో వినిపించింది. స్టార్ హీరోలు, హీరోయిన్లపై కాంట్రవర్సీ కామెంట్లు చేస్తూ తెగ ట్రెండ్ అవుతోంది పాయల్. గతంలో ఓ స్టార్ క్రికెటర్ గురించి షాకింగ్ కామెంట్స్ చేసింది పాయల్. ఓ క్రికెటర్ తనను మోసం చేశాడు అని షాక్ ఇచ్చింది పాయల్. ఆ క్రికెటర్ మరెవరో కాదు స్టార్ ప్లేయర్ ఇర్ఫాన్ పఠాన్. ఇర్ఫాన్ పఠాన్ తనతో ఐదేళ్లు డేటింగ్ చేశాడని తెలిపింది పాయల్. అలాగే గౌతం గంబీర్ పై కూడా సంచలన కామెంట్స్ చేసింది. గౌతం గంబీర్ నాకు ఎప్పుడూ మిస్డ్ కాల్స్ ఇచ్చేవాడు అని కామెంట్స్ చేసింది. ఇర్ఫాన్ పఠాన్‌తో బ్రేకప్ అయ్యాక నేను తొమ్మిదేళ్లుగా నేను ఎవరితోనూ శృంగారంలో పాల్గొనలేదు. ఇది నిజం. ఆ తర్వాత నాతో ఒక వ్యక్తి శృంగారం చేయడానికి ట్రై చేశాడు కానీ దాని పట్ల గౌరవం ఉంది అని రాసుకొచ్చింది. ఎవరితో పడితే వారితో సెక్స్ చేయలేం' అంటూ పోస్టును ఇన్ స్టాలో షేర్ చేసింది పాయల్. అలాగే.. మా నాన్నకు ముసల్మాన్స్ అంటే ఇష్టం ఉండదు కానీ నేను ఎప్పుడూ అతనికి మద్దతిగానే నిలిచా.. నేను ఎప్పుడూ చీట్ చేయలేదు.. ఇప్పుడు నా పరిస్థితి ఏంటో మీరే ఆలోచించండి అని రాసుకొచ్చింది పాయల్.. ఆ పోస్ట్ లు మరోసారి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, జాన్వీ కపూర్ 'పెద్ది' రేపటి నుంచి పూణేలో..



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ డ్రామా పెద్ది చిత్రీకరణ శర వేగంగా జరుగుతోంది. బుచ్చి బాబు సనా దర్శకత్వం లో వృద్ధి సినిమాస్ బ్యానరపై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నారు. ఈ చిత్రం భారీ స్థాయిలో చిత్రీకరణ జరుపుకుంటోంది.రేపు పూణేలో ప్రారంభమయ్యే నెక్స్ట్ షూటింగ్ షెడ్యూల్ కోసం టీం సిద్ధమవుతోంది. ఈ షెడ్యూల్‌లో రామ్ చరణ్, హీరోయిన్ జాన్వీ కపూర్ పై అద్భుతమైన పాటను చిత్రీకరించనున్నారు. అకాడమీ అవార్డు విన్నర్ మాస్ట్రో AR రెహమాన్ అదిరిపోయే సాంగ్ ని కంపోజ్ చేశారు.

ఈ సాంగ్ కి స్టార్ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. ఈ పాట విజువల్ ట్రీట్‌గా ఉండనుంది.సినిమా పోస్ట్‌ప్రొడక్షన్ పనులు కూడా సైమల్టేనియస్ కొనసాగుతున్నాయి. షెడ్యూల్ ప్రకారం సినిమా పూర్తయ్యేలా టీమ్ పాషన్ తో పనిచేస్తోంది. రామ్ చరణ్ తన పాత్ర కోసం కంప్లీట్ గా మేకోవర్ అయ్యారు. కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ పవర్ ఫుల్ పాత్రలో నటిస్తున్నారు, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీం వర్క్ చేస్తోంది. ఆర్ రత్నవేలు సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్. రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా మార్చి 27, 2026న పెద్ది గ్రాండ్ పాన్ఇండియా థియేట్రికల్ విడుదలకు సిద్ధంగా ఉంది. తారాగణం: గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, జాన్వీ కపూర్, శివ రాజ్ కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**